జీతాలివ్వకుంటే కార్యాలయాలు ముట్టడిస్తాం: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మంది ఉపాధ్యాయుల జీతాలు తక్షణం చెల్లించకుంటే ఆగస్టు మొదటి వారంలో ఖజానా కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న, పూర్వపు అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు హెచ్చరించారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అధ్యక్షతన గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జీఓ నెంబర్ 47 ద్వారా బదిలీ అయినా, పదోన్నతి పొందిన దాదాపు 60 వేల మంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతాలు పెండింగ్ ఉన్నాయని, తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీతాల చెల్లింపునకు సవరించిన క్యాడ ర్ స్ట్రెంత్ తక్షణం జిల్లాస్థాయి ఖజానా కార్యాలయాలకు పంపించాలని అలా జరగని పక్షంలో ఆగస్టు మొదటి వారంలో అన్ని జిల్లాల ఖజానా కార్యాలయాలను ముట్టడించి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ ఉన్న ఉపాధ్యాయుల సంపాదిత సెలవు బిల్లులు దాదాపు రూ.800 కోట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల విద్యాధికారులకు అధికారులు విధులకు సంబంధించి స్పష్టమైన ఉత్తర్వులు ఇంకా ఎప్పుడు ఇస్తారని కనీసం వారికి జీతాలు చెల్లించే ఏర్పాటైనా చేయాలని, ఇద్దరు మండల విద్యాధికారుల మధ్య అధికారాలు, విధులు సరి సమానంగా విభజన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వారికి కూడా భవిష్య నిధి మెడికల్ రీయంబర్స్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 హెడ్ జీతాలు, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం అమలు చేసి వారికి 30 శాతం జీతాలు పెంచి చెల్లించాలన్నారు. పెండింగ్‌లో అటువంటి 11వ పీఆర్సీ బకాయిలు, కరువుభత్యం బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమీషన్ వేయడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఒక నెలలోపే నివేదికను తప్పించుకుని సాధారణ ఎన్నికలకు వెళ్లే లోపే 50 శాతం మధ్యంతర భృతితో ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల విషయంలో ప్రభుత్వం తొందర పాటు చేయడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులకు అన్యా యం జరిగిందని, బదిలీలు జరిగిన తర్వాత పదోన్నతుల పేరుతో వాయిదాల వారీగా పదోన్నతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని, జీవో నెంబర్ 145ని సవరించి సీనియర్లకు పదోన్నతి అవకాశం కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 117 వలన, 3, 4, 5 తరగతుల విలీనం వలన ఈ విద్యా సంవత్సరం దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేరడం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్లస్ టు విధానం విఫలమైందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి మండలానికి ఒక ప్లస్ టు పాఠశాల ఏర్పాటు చేసి అర్హులైన ఉపాధ్యాయులకు రెగ్యులర్ ప్రాతిపదికన జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీయూ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, సుభాని, అంబరీషుడు, కాకుమాను జోజప్ప, పెదబాబు, చంద్రజిత్ యాదవ్, మహిళా కార్యదర్శి ఉమ తదితరులు పాల్గొన్నారు.

జులై 27ను 'కుల నిర్మూలన దినోత్సవం'గా జరుపుకుంటాం : బత్తుల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళిత కుల సంఘాలు నాయకులు మహాకవి, అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు పుట్టినరోజు (70 ఏళ్ల జన్మదినాన్ని) ఈ నెల 27ను కుల నిర్మూలన దినోత్సవంగా జరుపుకోనున్నట్లు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ తెలిపారు. ఆయన చాంబర్‌లో దళిత కుల సంఘాల నాయకులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్తి పద్మారావు చేసిన దళిత ఉద్యమాలను...చేసిన సేవలను కొనియాడారు. దళిత నాయకులు బండ్లమూడి స్టాలిన్ బాబు, చిన్నం డేవిడ్ విలియమ్స్, రాయపూడి మరియదాస్, కట్ట ధనరాజ్, నక్కల వరప్రసాద్, తనీరు ప్రసన్నకుమారి, వంగదారు శ్రీనివాసరావు, కొమ్మలపాటి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు జంగం దాసు, మాదాసు భాగ్యారావు, దేశమాల రవికుమార్(బాబు)సుధీర్ ఉన్నారు.

గ్రూప్-1,2 విద్యార్థులకు ఉచిత క్లాసులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు నిష్ణాతులైన ఫ్యాకల్టీచే 'గ్రూప్-1, గ్రూప్-2కు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా క్లాసులు నిర్వహిస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ తెలిపారు. ప్రభుత్వం త్వరలో గ్రూప్స్ నోటిఫికేషన్ వెలువడనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కార్యదర్శి కె.ఝాన్సీలక్ష్మి, సీనియర్ సహాయ కులు మల్లంపాటి సీతారామయ్య, గ్రంథాలయ అధికారులు ఐవీ దుర్గారెడ్డి, పూర్ణచంద్రరావు, జాగ్రఫీ ఫ్యాకల్టీ ఎంవీఎన్ నాయకుడు, సైన్స్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ ఎం.బాలకోటిరెడ్డి, ఎకానమి అండ్ ఇండియన్ సొసైటీ ఫ్యాకల్టీ జి.ఫణి కిరణ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్ ఫ్యాకల్టీ సీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు పాతర్ల నాగయ్య వర్ధంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : డోలాస్ నగర్‌లోని సీపీఐ(ఎంఎల్) కార్మిక నాయకులు కామ్రేడ్ పాతర్ల నాగయ్య స్తూపం వద్ద ఆదివారం సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో కామ్రేడ్ నాగయ్య 45వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కామ్రేడ్ నాగయ్య స్థూపానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ పాతర్ల నాగయ్య కార్మిక సంక్షేమానికి చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి మారెళ్ళ అంజిరెడ్డి, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, ఏఐఎఫ్‌టీయూ(న్యూ) నాయకులు కొర్రపాటి ఆదినారాయణ, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కూరపాటి కోటేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు దానబోయిన భాస్కరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎం పాఠ్యప్రణాళికకు ఉన్నత గుర్తింపు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, అభివృద్ధిలో ప్రతిభ కనబరిచినందుకు గాను అత్యంత ఉన్నత విశ్వవిద్యాలయంగా అవార్డును అందుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రఖ్యాత మీడియా సంస్థ 'అబ్జర్వ్ నౌ' ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా ఎడ్యుకేషన్ లీడర్స్ ద్వితీయ సమ్మేళనాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలు యూనివర్సిటీలకు వివిధ అంశాల్లో పురస్కారాలను అందించారు. ఇందులో భాగంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి పాఠ్య ప్రణాళిక రూపకల్పన, అభివృద్ధి కేటగిరీలో ఉన్నత విశ్వవిద్యాలయం అవార్డును ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గుజరాత్ ప్రభుత్వ కార్మిక శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ అంజూ శర్మ, అబ్జర్వ్ నౌ చీఫ్ ఎడిటర్ తానియ తికూ చేతుల మీదుగా పురస్కారాన్ని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ పంకజ్ బలీరియా అందుకున్నారు. యూనివర్సిటీకి అరుదైన గుర్తింపు లభించడం పట్ల వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానంలో పొందుపరిచిన మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు.

సంస్మరణ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అంబేద్కర్ భవన్‌లో అగస్టు 6వ తేదీన చుండూరు అమరవీరుల సంస్మరణ సభ జరుగుతుందని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం గుంటూరు నగరంలోని 47, 48 డివిజన్‌లోని డగ్లస్ స్కూల్ వద్ద ఉన్న అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్‌ల విగ్రహాల వద్ద దళిత గిరిజన చైతన్య సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ దళిత గిరిజనులపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు దళిత బహుజన కులాలన్నీ సంఘటిత శక్తులుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళిత గిరిజన అభివృద్ధి కోసం నిర్దేశించబడిన 27 ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో బీఎర్రగుంట్ల సుజాతరావు, జొన్నలగడ్డ శ్రీకాంత్, నల్లపు నీలాంబరం, కర్ర బాబు, స్టీఫెన్, ప్రభుదాసు, మీగడ జాన్‌బాబు, సాల్మన్‌రాజు, సమర్పణరావు, ఏసుబాబు తదితరులు ఉన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం

విశాలాంధ్ర, తెనాలి : అపరిష్కృత ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి తెనాలి మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే శివకుమార్, చైర్‌పర్సన్‌తో పాటు అన్ని వార్డుల సభ్యులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తమ వంతుగా పూర్తి సహకారం అందించారని తెలిపారు. సహకరించిన ప్రతి వార్డు, సచివాలయం కార్యదర్శులకు, ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈహెచ్‌ఎస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎన్జీవో కళ్యాణ మండపంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా, ఉదయ్ హాస్పిటల్ ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ మున్నంగి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు షుగర్ పరీక్ష, ఊపిరితిత్తుల పరీక్ష, ఈసీజీ, బీఎంఐ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే ప్రత్యూష డెంటల్ హాస్పిటల్ అధినేత, ఇంప్లాంట్ అండ్ పెరియోడాంటిస్ట్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి కంప్యూటర్ స్క్రీనింగ్ ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు కూడా చేశారు. అనంతరం ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు, నగర పరిసర ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగులందరూ ఈ ఉచిత మెగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో ఆరోగ్య రీతా ఏవైనా సమస్యలు తెలెత్తినా ఉదయ్ హాస్పిటల్స్‌లోనూ...ప్రత్యూష డెంటల్ హాస్పిటల్స్‌లో ఈహెచ్‌ఎస్ ఉన్నందున ఇక్కడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓ సెక్రటరీ శెట్టిపల్లి సతీష్‌కుమార్, ఉమెన్ విభాగం స్టేట్ కన్వీనర్ పి.మాధవి, జాయింట్ సెక్రటరీ సుకుమార్, ఏపీ ఎన్జీఓ నగర అధ్యక్షులు ఎస్వీఎస్ సూరి, సెక్రటరీ సీహెచ్.కళ్యాణ్ కుమార్, జిల్లా ఉమెన్ విభాగం చైర్మన్ ఎం.రాధారాణి, ఉదయ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : మణిపూర్ దుర్ఘటనపై సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 25న గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర నాయకులు జి.ఓబులేశు హాజరుకానున్నట్లు వెల్లడించారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో బ్లాక్ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కోట మాల్యాద్రి మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై దేశవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సమస్యను పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. మణిపూర్ ఘటనపై దృష్టి పెట్టాల్సిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలతో కాలం గడపడం దుర్మార్గమన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ నెల 25న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి నగరంలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవానాయక్, బోసు, బాబు, శ్రీను, బుజ్జి, నగర ఏఐవైఎఫ్ అధ్యక్షులు చిన్నపోతుల శ్రీనివాసరావు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తెనాలి : రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక యం యం జ్యువెలర్స్ వద్ద నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని షేక్ సబీనాకు వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు రొమేనియా దేశం వెళ్ళేందుకుకు గాను ప్రోత్సాహకరంగా 50 వేల రూపాయల నగదును అందజేశారు. అదేవిధంగా మరో 8 మంది విద్యార్థినులకు బాలిక సాధికారత కార్యక్రమం క్రింద సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ గైనకాలజిస్ట్ కె.అర్చన రెడ్డి, రోటరీ క్లబ్ ట్రెజరర్ జగదీశ్వరమ్మ, బన్నాలి మనీ దేవి పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రమేష్ కుమార్ జైన్, నరేష్ కుమార్ జైన్, డాక్టర్ రవీంద్ర, బత్తుల బుజ్జి, ప్రవీణ్ కాకుమాను, కృష్ణ చైతన్య, కుర్రా శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, కె.యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కిజోఫ్రీనియా పేషంట్లకు ఉచితంగా మందులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానస స్కిజోఫ్రీనియా ఫౌండేషన్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సైకియాట్రీ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని మానస హాస్పిటల్ నందు ఆదివారం ఉదయం స్కిజోఫ్రీనియా పేషంట్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కిజోఫ్రీనియా పేషంట్లకు ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఫ్యామిలీ కౌన్సిలింగ్ కూడా చేశారు. సుమారు 100మంది పేషంట్లు హాజరై వైద్య సేవలను పొందారు. అనంతరం ఏపీ సైకియాట్రీ సొసైటీ అధ్యక్షులు, మానస స్కిజోఫ్రీనియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఐవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ స్కిజోఫ్రీనియా బాధపడుతున్న పేషంట్లు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ ఐ.శరత్ చంద్ర, ఏపీ సైకియాట్రీ సొసైటీ కార్యదర్శి, మానస హాస్పిటల్ న్యూరో మోడ్యులేషన్ క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్ ఐ.రమ్య పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఏఐవైఎఫ్ నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : మణిపూర్ మారణహోమానికి నిరసనగా మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మణిపూర్ మారణ హోమానికి నిరసనగా ఏఐవైఎఫ్ మోదీ, అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ ఏ రాజ్యాంగం ప్రకారం నరేంద్ర మోదీ, అమిత్ షా ఎన్నికయ్యారో అదే రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా రోజురోజుకు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా వారి ప్రవర్తన ఉందని అన్నారు. ఇలాగే కొనసాగితే 2024 ఇంటికి వెళ్ళటం ఖాయమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారమే ధ్యేయంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో మతకల్లోలాలు రేపుతూ వివిధ రాష్ట్రాలలోని వివిధ తెగల మధ్య విచ్ఛిన్న వైష్యమ్యాలను మతాలకు పులిమి ఒక మతానికి సంబంధించి ప్రజలపై దాడులకు తెగబడుతూ హతమార్చడం జరుగుతుందన్నారు. ప్రజల మధ్య అంతర్యాలను తొలగించాల్సిన హోంమంత్రి అమిత్ షా నోరు మెదపకపోవడం అమానుషమని అన్నారు. మణిపూర్‌లో స్త్రీలను బట్టలు లేకుండా ఊరేగింపు చేసి మానభంగం చేసిన ఘటన యావత్ భారతదేశం సిగ్గుపడేలా ఉందని, కనీసం ప్రధాని నరేంద్ర మోదీ ఆ చర్యలను ఖండించకపోవడం శోచనీయమని అన్నారు. మణిపూర్‌లో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీజేపీ కుట్రని దేశ ప్రజలు తెలుసుకొని రాబోయే రోజుల్లో దేశం నుంచి బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అధ్యక్షుడు జాలాది నవీన్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నిరసన తెలియజేసి అడుగుతుంటే నోరెత్తి మాట్లాడలేని ప్రధాని మోదీ, అమిత్ షాలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న దేశంలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే దేశంలో మహిళా లోకం తలెత్తుకోలేని పరిస్థితుల్లో ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఇంటూరి గోపి, జాలాది చైతన్య, గుమ్మా మణికంఠ, జె.శ్రీకాంత్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేళి నరసింహారావు కన్నుమూత

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి మున్సిపల్ ఉద్యోగి కేళి నరసింహారావు(53) శనివారం రాత్రి కన్నుముశారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ పార్టీ నాయకులు కేళి నరసింహారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కేళి నరసింహారావు భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ దాంగే, మునగాల రామారావు, కర్రి వెంకటేశ్వరావు, కర్రి సురేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి బురగ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జొన్న శివ శంకర్ రావు, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, కె.వెంకయ్య, వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మేకా అంజిరెడ్డి, గోరె బాబు, కేళి వెంకటేశ్వరరావు, మాచర్ల అబ్బు, గంగాధర్, కళ్యాణ్ సుబ్బు, నవీన్, కేళి కరుణాకర్, వైసీపీ తాడేపల్లి పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, ముదిగొండ ప్రకాష్, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, కాటాబత్తుల నిర్మల, అద్దంకి మురళి, అమీర్, హరికృష్ణ, ధనుజ్ తదితరులు ఉన్నారు. అనంతరం నరసింహరావు అంతిమ యాత్ర సాగింది.

ఆడిట్ శాఖ భవిష్యత్తు అభివృద్ధిపై చర్చ

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ఆడిట్ శాఖ ఉద్యోగుల సమావేశం మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్‌లో ఆదివారం రాష్ట్ర ఆడిట్ శాఖ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో జూనియర్ ఆడిటర్లు సీనియర్ ఆడిటర్లు సహాయ అధికారులు, జిల్లా అధికారులు అందరూ ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి వారి శాఖ అభివృద్ధి పట్ల వారికున్న ఉద్దేశాలు ముఖ్యమైన అంశాలపై కులంకుశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టర్ ఆర్.హరి ప్రకాష్ తను పదవి స్వీకరించి ఫిబ్రవరి 2022 నుంచి నేటి వరకు తీసుకొచ్చిన వినూత్న డిపార్ట్మెంట్ అభివృద్ధికి చేసిన సేవను సభకు విచ్చేసిన ఆడిట్ శాఖ సిబ్బంది కొనియాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సీఏఆర్ ఆర్ రిపోర్టు 2012-13 సంవత్సరం నుంచి 2017-18 సంవత్సరాలు వరకు ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆడిట్ సిబ్బంది అనేక సంవత్సరాలుగా కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు మొదలగు సాంకేతిక సామాగ్రి లేని సమస్య గుర్తించి ప్రత్యేక ఆర్థిక శాఖ కార్యదర్శి వారిని ఒప్పించి బడ్జెట్ కేటాయింపులు చేసి త్వరితగతిన సాంకేతిక సామాగ్రిని కొనుగోలు చేసి ఆడిట్ సిబ్బందికి అందించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఆడిట్ ప్రక్రియ కొత్త పుంతలు తొక్కిస్తూ ముందడుగు వేసి అడుగులో భాగంగా దేవాలయ అకౌంట్‌పై ఆడిట్ విధానం తొలగించే పరిస్థితి నుంచి రాష్ట్రంలోని 6(ఏ) దేవాలయాలలో ముందస్తు ఆడిట్ విధానమును ప్రభుత్వం అనుమతితో తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ప్రభుత్వం వారికి సకాలంలో చెల్లింపు ఇతర చట్టబద్ధ చెల్లింపులు వార్షిక అకౌంట్ తనిఖీలలో పారదర్శక రావడానికి ఆస్కారమైందన్నారు. ఆడిట్ డిపార్ట్మెంట్ స్థాయి పెంచే క్రమంలో అనేక పర్యాయములు ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు కలిసి ముందస్తు ఆడిట్ విధానాన్ని ప్రభుత్వం అనుమతితో తీసుకురావడం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న 126 మున్సిపాలిటీల్లో విజయవంతంగా ప్రీ ఆడిట్ విధానం తీసుకురావడం జరిగిందన్నారు. ఇంతే కాకుండా యూనివర్సిటీలో పియాడిట్ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ డిజైన్ డెవలప్మెంట్ కొత్త జిల్లాలలో వాహన సదుపాయాలు కూడా తీసుకురావడం జరిగిందని తెలిపారు. డైరెక్టర్ తన అభిప్రాయములు సిబ్బంది చర్చించి అభిప్రాయములపై తన పరిధి మేరకు భరోసా ఇవ్వడం జరిగింది. డైరెక్టర్ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆడిట్ శాఖ సిబ్బందికి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. క్రమశిక్షణ విధి నిర్వహణలో అత్యున్నత సేవలందించిన ఉద్యోగులను ప్రోత్సహించడానికి ఆడిట్ డిపార్ట్మెంటులో మొట్టమొదటిసారిగా స్వతంత్ర గణతంత్ర దినోత్సవంలలో ప్రత్యేక మెరిటోరియస్ సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగిందని, తద్వారా ఉన్నత విలువలు వృత్తి నిర్వహణలో నిబద్ధత కలిగిన సిబ్బందికి తగిన గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ఐక్య కార్యాచరణ సమితి సిబ్బంది రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టర్ ఆర్.హరి ప్రకాష్ పదవి చేపట్టినప్పటి నుంచి తాను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ శాఖ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కృష్ణారావు, కృష్ణమోహన్, సూర్య భాస్కర్, వి.శ్రీనివాస్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విద్యతోనే సూర్య బలిజ సంఘీయుల అభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు : అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న సూర్య బలిజ సంఘీయులు సామాజిక రాజకీయ అభివృద్ధికి విద్య తప్ప నిసరి అని సూర్య బలిజ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు డాక్టర్ చదలవాడ రవీంద్రనాథ్, చదలవాడ వేణుబాబు అన్నారు. స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం కొరటాల సమావేశ మందిరంలో సూర్య బలిజ విద్యా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, బ్యాగులు, ఉపకార వేతనాలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన సంఘం కార్యదర్శి మద్దెల కైలాస్ నాథ్ బాబు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా సంఘం ఆధ్వర్యంలో విద్యా సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సంఘ నాయకులు చదలవాడ రఘురాం, సిద్ధా బత్తుని శ్రీనివాసరావు, దాసరి నాగేశ్వరరావు, నగర కార్యదర్శి మోహన్ రావు, విజయకుమార్, పువ్వుల మహేష్, సిహెచ్ సుధాకర్, అవధానుల లింగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి పదవులు ఇవ్వండి

విశాలాంధ్ర-తాడికొండ : పట్టుదల నమ్మకంతో పార్టీకి కష్టపడి పనిచేసే వారికి పదవులు ఇవ్వాలని పలువురు వైసీపీ నాయకులు కోరారు. తాడికొండ పాత సినిమా హాలులో వైసీపీలోని అసమ్మతి నాయకులు ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తాడికొండ సొసైటీ అధ్యక్ష పదవికి పోటీ పెరిగింది. ఈ నేపథ్యంలో కొందరు ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అధిష్టానం కొందరు వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని పదవులను కట్టబెడుతోందని కష్టపడే వారిని పక్కన పెడుతోందని ఇచ్చిన వారికే మరలా పదవులు ఇస్తూ వారిని అందలం ఎక్కిస్తుందని మండిపడ్డారు. అధిష్టానానికి ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అన్ని వర్గాలతో చర్చించకుండా సొసైటీ అధ్యక్ష పదవి ఎలా ఇస్తారంటూ నిలదీశారు. విలేకరుల సమావేశంలో షేక్ ఖలీల్, జానీ, ఎండీ హుస్సేన్, అల్లాభక్షు, షరీఫ్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లకు కేంద్రమే బాధ్యత వహించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : మణిపూర్‌లో జరుగుతున్న హింసకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ, సామూహిక అత్యాచారాలను నిరసిస్తూ పట్టణంలోని నేతాజీ సెంటర్‌లో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈమని అప్పారావు, బూరగ వెంకటేశ్వర్లు, పి.గిరిజ, దొంతిరెడ్డి విజయ లక్ష్మి, సుధా, కట్టా మేరీ, వేముల దుర్గారావు పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఎ వింగ్, యూనిట్ నం.511, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర - 400093

వేలం మరియు అమ్మకం కోసం పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు, ప్రత్యేకించి రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / హామీదారుకి ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా, ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తి ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడినది. ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్న సదరు స్థిర ఆస్తిని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏముంటే అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" ప్రాతిపదికపై విక్రయించబడుతున్నది. స్థిర ఆస్తి విక్రయం కొరకు అధీకృత అధికారి ద్వారా మా సర్వీస్ పార్టనర్, ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్ అనగా...https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించడానికి ఆఫర్లను ఆహ్వానించడమైనది. దీని వివరాలు కింద పేర్కొనడమైనది. మరియు విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఫ్ఇడిఎఫ్ఐఎన్ఎ) సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా www.fedfina.com నందు అందుబాటులో ఉంచిన లింక్‌ను పరిశీలించగలరు. & https://www.fedfina.com/public-notice-for-auction-cum-sale/.

ఆస్తుల వివరాలు	గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రీలోని నడింపాలెం గ్రామ పరిధులకు చెందిన డిమార్కేషన్ నెం.386, అసెస్మెంట్ నెం.564లో ఆర్‌సిసి పైకప్పు నిర్మాణాలతో 130 చదరపు గజాల విస్తీర్ణం లేదా 108.69 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం.
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 12,89,730/- (పన్నెండు లక్షల ఎనభైతొమ్మిదివేల ఏడువందల ముప్పై రూపాయలు మాత్రమే)
'ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్' పేరిట డిడి/పీఓ. ద్వారా ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	రూ. 1,28,973/- (ఒక లక్ష ఇరవైఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇఎండితో టెండరు/సీలువేసిన ఆఫర్‌తో బిడ్ల సమర్పణ కొరకు చివరి తేదీ, సమయం మరియు వేదిక	25 ఆగస్టు, 2023 సా.05:00 గంటల వరకు. డోర్ నెం: 6-10-54, జయ సిన్హా ప్రైడ్, 2వ అంతస్తు, అరండల్‌పేట, 10/3 లైన్, ఆర్య సమాజం ఎదురుగా, గుంటూరు-522002.
బిడ్లు తెరుచు తేదీ & సమయం:	28 ఆగస్టు, 2023, ఉదయం 10:00 గంటల నుంచి 10:30 గంటల వరకు
ఆస్తుల తనిఖీ	22 ఆగస్టు, 2023, సా. 5గంటల ముందు.
విజయవంతమైన బిడ్డర్ ధ్రువీకరణకు అంగీకరించిన అత్యధిక బిడ్‌లో 25% (ఇఎండి సహా) చెల్లింపు కొరకు చివరి తేదీ	బిడ్ ధ్రువీకరించిన తేదీ నుంచి తదుపరి పనిదినంలో చెల్లింపు చేయవలెను.
అత్యధిక బిడ్‌లో మిగిలిన 75% చెల్లింపు కొరకు చివరి తేదీ	బిడ్ ధ్రువీకరించిన తేదీ నుంచి 15 రోజుల్లోగా.
రుణం వివరాలు	లోన్ ఎ/సి నం. FEDVIJOHL0487334 శ్రీ కొప్పురావూరి సుధాకర్ (రుణగ్రహీత) శ్రీమతి కొప్పురావూరి నాగలక్ష్మి (సహ-రుణగ్రహీత)
భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో మొత్తం బకాయిలు	08/06/2023 నాటికి రూ. 27,82,951/- (ఇరవై ఏడు లక్షల ఎనభైరెండు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే)

విక్రయం యొక్క ముఖ్య నియమాలు & షరతులు:

(1) బిడ్ డాక్యుమెంట్ యొక్క తదుపరి నిబంధనలు మరియు షరతుల ప్రకారం మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం వేలం నిర్వహించబడును. బిడ్డర్లు బిడ్ డాక్యుమెంట్లు, ఇ-వేలం కోసం ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు మరియు ఆన్‌లైన్‌లో సమర్పించబడే బిడ్ ఫారమ్ కోసం మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనగా వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా వెళ్ళవచ్చు.

(2) ఉద్దేశించిన కొనుగోలుదారులు / బిడ్డర్లు అందరూ పైన పేర్కొన్నట్లుగా వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో తమ పేరు నమోదు చేసుకుని పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఇ-వేలంలో పాల్గొనడానికి ఉచితంగా తమ యూజర్ ఐడీ మరియు పాస్వర్డ్‌ను రూపొందించుకోవాలి.

(3) కాబోయే బిడ్డర్లు ఇ-వేలంపై ఏదైనా విచారణ, సమాచారం, మద్దతు, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం వ యొక్క క్లయింట్ సర్వీస్ డెలివరీ (సిఎస్‌డి) మరియు ఇ-వేలం సర్వీస్ పార్టనర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను E-mail ID:gujarat@c1india.com/support@bankeauctions.com ద్వారా లేదా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారి శ్రీ యార్లగడ్డ హరి సందీప్-(మొబైల్: 95330 88048)ను సంప్రదించవచ్చు.

(4) అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తి/లపై ఎటువంటి రుణభారం లేదు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న విధంగా ఆస్తి మరియు దాని పత్రాలను లేదా ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదైనా ఇతర తేదీ మరియు సమయంలో తనిఖీ చేయవచ్చును. మరియు వారు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై ప్రభావం చూపే భారం, ఇ-వేలంలో ఉంచబడిన ఆస్తి/లు టైటిల్ మరియు క్లెయిమ్‌లు / హక్కు/బకాయిలు / ఆస్తిని ప్రభావితం చేయడం గురించి వారి సొంతంగా స్వతంత్ర విచారణలు చేయాలి. ఇ-వేలం ప్రకటన FEDFINA యొక్క ఏ విధమైన నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు. ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు తెలిసిన లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి /సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా మూడవ పక్షం దావాలు / హక్కులు / బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.

(5) విజయవంతమైన బిడ్డర్ తనకు అనుకూలంగా అమ్మకం జరిగిన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బిడ్‌కు ముందు జమ చేసిన 10%తో కలిపి) డిపాజిట్ చేయాలి. ముంబైలో చెల్లుబాటయ్యేలా 'ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్' పేరిట తీసిన బ్యాంకర్ చెక్/డీడీ రూపంలో మాత్రమే చెల్లింపు చేయాలి.

(6) ఏ కారణం చేతనైనా ఇఎండీ యొక్క వాపసు ఆలస్యం అయినట్లయితే టెండరుదారులు ఎటువంటి వడ్డీని క్లెయిమ్ చేయడానికి అర్హులు కారు.

(7) హామీగా పెట్టిన ఆస్తి(లు) "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏముంటే అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "ప్రత్యామ్నాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకానికి ఉంచబడును. అమ్మకానికి ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు)కి సంబంధించి ఎటువంటి అనుమతి / లైసెన్స్ మొదలైనవాటిని పొందేందుకు FEDFINA ఎటువంటి బాధ్యత తీసుకోదు. మరియు హామీగా పెట్టిన ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు)కి సంబంధించి నీరు/సేవా ఛార్జీలు, బదిలీ రుసుములు, విద్యుత్ బకాయిలు, స్థానిక సంస్థ యొక్క బకాయిలు మరియు / లేదా ఏదైనా ఇతర బకాయిలు, పన్నులకు FEDFINA ఎటువంటి బాధ్యత వహించదు.

(8) హామీగా పెట్టిన ఆస్తులను విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు వెచ్చించిన ఖర్చులతో FEDFINA యొక్క బకాయిలు లేదా FEDFINA ఆమోదయోగ్యమైన దానిలో కొంత భాగాన్ని రుణగ్రహీత లేదా హామీదారు(లు) తరపున టెండర్ చేయబడినట్లయితే, హామీగా పెట్టిన ఆస్తి (లు) విక్రయించబడదు. ఇప్పటికే FEDFINA కి చెల్లించిన మొత్తంపై ఎలాంటి వడ్డీని క్లెయిమ్ చేయడానికి టెండర్‌దారులకు అర్హత ఉండదు.

(9) ఇ-వేలంలో పాల్గొనడానికి, కొనుగోలుదారులు/బిడ్‌దారులు 'ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్'పేరుతో ముంబయిలో చెల్లుబాటయ్యే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి యొక్క వడ్డీ-రహిత రీఫండబుల్ ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండీ) చెల్లింపు వివరాలను స్వీయ-ధృవీకరణ చేసిన పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్, నివాస చిరునామా ధృవీకరణ, కంపెనీ విషయంలో బోర్డు తీర్మానాలు మరియు పైన పేర్కొన్న విధంగా చిరునామా రుజువుతో వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో సమర్పించాలి / అప్‌లోడ్ చేయాలి. రుణగ్రహీత (లు) / తనఖాదారు(లు) / హామీదారు (లు) సర్ఫేసీ చట్టం యొక్క రూల్ 8 (6) & 9 (1) ప్రకారం ఈ నోటీసు తేదీ నుంచి 30 రోజుల్లోగా పైన పేర్కొన్న బకాయిలను పూర్తిగా డిశ్చార్జ్ చేయడానికి మరియు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడానికి చట్టబద్ధమైన 30 రోజుల నోటీసు ఇవ్వబడింది. ఈ విధంగా చేయుటలోవిఫలమైనట్లయితే పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడును. ఒకవేళ ఆంగ్లీషు మరియు స్థానిక వార్తాపత్రికలో అమ్మకపు ప్రకటన, ప్రచురణల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే, అటువంటి సందర్భంలో ఆంగ్ల వార్తాపత్రిక స్థానిక వార్తాపత్రికను భర్తీ చేస్తుంది మరియు ఇది తుది కాపీగా పరిగణించబడుతుంది. తద్వారా అస్పష్టత తొలగిపోతుంది. రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులు FEDFINA కి చెల్లించాల్సిన మొత్తాన్ని పూర్తిగా విక్రయ తేదీకి ముందు చెల్లిస్తే... వేలం నిలిపివేయబడుతుంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి మా అధికారిక వెబ్‌సైట్ www.fedfina.com & https://www.fedfina.com/public-notice-for-auction-cum-sale ని సందర్శించండి లేదా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారి శ్రీ యార్లగడ్డ హరి సందీప్ - 9533088048, E-mail ID: harisandeep@Fedfina.com సంప్రదించగలరు.

ప్రత్యేక సూచన: -ఇ-వేలం ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (FEDFINA) తరపున మా సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ముందుగా పేర్కొన్న తేదీలో నిర్వహించబడును. బిడ్డర్లు తమ సొంత ఇల్లు / కార్యాలయాలు / వారి బిడ్ యొక్క స్థలం నుండి రిజర్వ్ ప్రైస్ కంటే ఎక్కువగా వారి ఎంపిక ప్రకారం కోట్ చేస్తారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ మరియు ఇతర అవసరమైన సామాగ్రిని బిడ్డర్లు స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ వైఫల్యా (ఏదైనా కారణం కావచ్చు)నికి బిడ్డర్లదే పూర్తి బాధ్యత మరియు FEDFINA లేదా ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఊహాజనిత పరిస్థితులకు బాధ్యత వహించరని దయచేసి గమనంలోకి తీసుకోవాలి. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలు చేసుకోవాలని అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు ఇ-వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు. అయినప్పటికీ, అటువంటి సంక్లిష్ట పరిస్థితులను నివారించడానికి అతను/ఆమె బిడ్‌ను కోట్ చేయడానికి/మెరుగుపరచడానికి చివరి క్షణం వరకు వేచి ఉండవద్దని బిడ్డర్(లు)ను అభ్యర్థించడమైంది.

తేదీ: 24/07/2023
ప్రదేశము: గుంటూరు

సం/- అధీకృత అధికారి
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

శ్రీకర్షక్ సీడ్స్ దుకాణంలో తనిఖీలు

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక శ్రీకర్షక్ సీడ్స్ దుకాణంలో జిల్లా వ్యవసాశాఖాధికారి మురళీ తన బృందంతో కలిసి శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈపూరు మండలంలోని చిట్టాపురం గ్రామంలో వీరబ్రహ్మేంద్ర నర్సరిలో పండించిన మిర్చి పంట నకిలీ విత్తనాలు అని రైతులు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు విచారించగా కారంపూడిలోని శ్రీకర్షక్ సీడ్స్ దుకాణంలో మిర్చి విత్తనాలను కొనుగోలు చేసినట్లు రైతులు బిల్లులు చూపించినట్లు తెలిపారన్నారు. ఆ బిల్లుల ఆధారంగా తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీలలో బిల్లులు లేని విత్తనాలను గుర్తించామని, వాటి అమ్మకాలను నిలుపుదల చేస్తున్నట్లు మురళి తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - నకరికల్లు : గ్రామీణ వైద్యులు ప్రజలకు సేవా గుణంతో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారని డాక్టర్ పేరం రాజనందారెడ్డి అన్నారు. నకరికల్లు మండలంలోని ఆర్ఎంపి పి.ఎం.పి. వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును ఆదివారం నకరికల్లులో నిర్వహించారు. సీనియర్ ఆర్ఎంపి వైద్యులైన గుండ్లపల్లికి చెందిన చింతపల్లి ఫకీర్ అహ్మద్, చేజర్ల ఆచారి, నకరికల్లు బ్రహ్మం, కుంకలగుంట రత్నం, నరసింగపాడు రమణారెడ్డి, గుండ్లపల్లి హుస్సేన్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పేరం రాజనందారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలు ఎప్పుడు ప్రజలకు అవసరమవుతూనే ఉంటాయన్నారు. డాక్టర్ పేరం రాజ్యలక్ష్మి, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, ఏపీ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆర్ఎంపి (ఐ) & పిఎంపి 213/84 నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు షేక్.బాజీ, కార్యదర్శి షేక్.సైదా, నకరికల్లు మండలం అధ్యక్షుడు బాపతు చెన్నారెడ్డి, ట్రెజరర్ నారాయణ, మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

రియాల్టర్ల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ సభ్యులు ఆత్మీయ సమావేశం నాగార్జున గ్రాండ్ సిటీ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన బాజీ షేక్ మాట్లాడుతూ త్వరలో వినుకొండ రియల్టర్స్ (ఏజెంట్స్)ను ఒక తాటి పైకి వచ్చే విధంగా యూనియన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వంకైన తమ ద్వారా వేలకోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందని అయినప్పటికీ తమను గుర్తించలేకపోవడం దురదృష్టకరం అని తెలియజేశారు. రానున్న అతి కొద్ది రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసి తమ విధివిధానాలు తెలియజేస్తామని చెప్పారు. వినుకొండలో ఉన్న రియల్ ఎస్టేట్ ఏజెంట్లను సంఘటీతం చేసీ వారికీ అండగా నిలిచే కార్యవర్గం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు,గుర్రం వెంకటేశ్వర్లు, పలిటుల్లా, కృష్ణారెడ్డి, వలి ఖాన్, రాఘవయ్య, సుభాని, సైదులు, మునయ్య, శ్రీను, వాసు, ఇస్మాయిల్, మస్తాన్వలి, అజయ్, నంబుల రాంబాబు, కే.రమేష్, హనుమంతరావు, రామారావు, ములే వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాప్‌టాప్ అందజేత

విశాలాంధ్ర-అమరావతి : మునగోడు గ్రామంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్‌కి గురై మంచంలో ఉన్న మునుగోడు గ్రామానికి చెందిన గుమ్మా శ్రీనందుకి, ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థికి ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాష్ సహకారంతో చదువు అవసరాల నిమిత్తం లాప్‌టాప్‌ను ఆదివారం అందజేశారు. స్టేట్ లీగల్ సెల్ ఇంచార్జ్ మాగలూరి హరిబాబు, భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, వేపూరి సుబ్బారావు, ఫౌండేషన్ సభ్యులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాదు, రామారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సతీష్ కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-పెదకూరపాడు : బుచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన పరుచూరి సతీష్ అనారోగ్య కారణంతో మరణించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి టీడీపీ అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్, వడ్లమూడి అప్పారావు, బి.రామ్‌గోపాల్‌రావు, పరుచూరి పూర్ణచంద్రరావు, బి.రాంబాబు, వెంకటరావు, భాష్యం ఆంజనేయులు, పి.శ్రీనివాసరావు, గల్లా బాబురావు తదితరులు ఉన్నారు.

జనసేన నేతలకు పోలీసుల నోటీసులు

విశాలాంధ్ర-గురజాల : గుంటూరు జిల్లా కృష్ణాయపాలెంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభను శాంతియుతంగా అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ కార్యక్రమానికి జనసేన నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. జిల్లా కార్యదర్శి కటకం అంకారావుకు పోలీసులు 151 నోటీసు జారీ చేయడంపై ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన చలో కృష్ణయ్య పాలెం కార్యక్రమం విజయవంతం చేసి తీరుతామని ఆయన తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-వినుకొండ: మణిపూర్‌లో మహిళలపై సామూహిక హత్యచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏ.ఐ.పి.యస్.ఓ ఆధ్వర్యంలో వినుకొండ బస్ స్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం నుండి శివయ్య స్థూపం సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.పి.యస్.ఓ రాష్ట్ర కన్వీనర్ మహంకాళి సుబ్బారావు, రెడ్డి బోయిన సాగర్ బాబు, పామర్తి సురేష్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు

బీజేపీ మహిళా నేతల మౌనం సిగ్గుచేటు

విశాలాంధ్ర-గుంటూరు : మణిపూర్‌లో చోటుచేసుకున్న సంఘటనపై బీజేపీ లోని మహిళా నేతలు, మహిళా మంత్రులు మౌనం వహించడం సిగ్గుచేటని ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు షేక్ జియావుర్ రహమాన్ అన్నారు. తోటి మహిళలపై అన్యాయం జరిగినప్పుడు పార్టీలకతీతంగా మానవత్వంతో స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలను వివస్త్రలను చేసి వారిపై మూకుమ్మడిగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

మణిపూర్ ఘటనను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి

జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-మాచర్ల : మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ బీజేపీ రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం దక్కించుకునేందుకు దేశంలోని అనేక రాష్ట్రాల్లో మతకల్లోలాలు రేపటం దుర్మార్గం అన్నారు. దానికి ఉదాహరణ ఈశాన్య రాష్ట్రాల్లోని మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య వైషమ్యాలను సృష్టించి మత విద్వేషాలకు పాల్పడటమేనన్నారు. ఇప్పటికే 160 మంది ఒకే మతానికి సంబంధించిన వారిని హతమార్చడం జరిగిందని, ఈ అరాచకానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలు బాధ్యత వహించాల్సి ఉందన్నారు. అధికారం కోసం మతాలు తెగల మధ్య చిచ్చులు రేపటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్యగా మారిందని, జరుగుతున్న పరిణామాలపై దేశ ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న మన దేశంలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే దేశంలోని మహిళాలోకం తలెత్తుకోలేని పరిస్థితుల్లో ఉందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదంతో దేశానికి రానున్న రోజుల్లో ప్రమాదం పొంచి ఉందన్నారు. పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ దేశానికి తండ్రి పాత్ర పోషించవలసిన కేంద్రం రాజకీయాలకు తెరతీయటంతో పలు రాష్ట్రాల్లో మత విధ్వంసాలు చెలరేగి అమాయక ప్రజలు ప్రాణాలు విడుస్తున్నారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో అత్యంత పాశవికంగా ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ వారిపై అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న మానవ మృగాలను వెంటనే అరెస్టులు చేసి తీవ్రమైన శిక్షలు విధించాలని, ఇలాంటి ఘటనలకు బాధ్యులైన హోంమంత్రి అమిత్ షా, నరేంద్ర మోదీ పదవుల నుంచి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 14న జరిగే ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ, సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 6 వరకూ జరగనున్న బస్సు యాత్రకు ప్రజలు, కార్మికులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని, మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనపై ఈ నెల 25న అన్ని మండల కేంద్రాలలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనను పెద్దఎత్తున తెలపనున్నట్లు సమావేశంలో తీర్మానం చేసినట్టు వారు పేర్కొన్నారు. సమావేశంలో మాచర్ల, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండల సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య, షేక్ సైదా, కేతావత్ రంగనాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ సాంస్కృతిక రంగాలు కాపాడుకోవాలి

ఇప్టా జాతీయ కార్యదర్శి గని

విశాలాంధ్ర-నరసరావుపేట : సంప్రదాయ సాంస్కృతిక రంగాన్ని నిర్వీర్యం చేస్తూ విదేశీయ సంస్కృతిని ప్రవేశపెడుతూ దేశంలో ఉన్న శాస్త్రీయ కళలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకవర్గ విధానాలపై ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు చైతన్యవంతంగా ఉద్యమించాలని ఇప్టా జాతీయ కార్యదర్శి గని పిలుపునిచ్చారు. ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా సమితి సమావేశంలో గని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు మద్దుకూరి రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. సభలో గని మాట్లాడుతూ కళ కళ కోసం కాదు... కళ ప్రజల కోసం.. ప్రజా చైతన్యం కోసం.. అనే నినాదంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఇతివృత్తాలుగా మలిచి పాటల రూపంలో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పట్ల కనువిప్పు కలిగించే విధంగా నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పదిలపరచుకున్న ఏకైక కళా సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అని అన్నారు. పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి నేటి సమాజం వరకు ప్రభుత్వాలు మనుగడ కోసం ప్రజల అవసరాలపై తన దైన పద్ధతిలో ప్రజల ముందు నిలిచిన ఏకైక కళా సంస్థ ప్రజానాట్యమండలి అన్నారు. దేశ అభివృద్ధిని పక్కనపెట్టి మత ఉన్మాదంతో చెలరేగిపోతూ మనుధర్మ శాస్త్రాన్ని బలవంతపు నిర్ణయాలతో ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జరిగే ప్రజా పోరాటాలలో ప్రజాకళల ద్వారా కళాకారులు పాల్గొనాలన్నారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనపై సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నా ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ భవిషత్ కార్యాకలాపాలపై ప్రసంగించారు. జిల్లా నాయకులు వి.చెన్నకేశవరావు, మునగోటి శ్రీను, బొంత నాగేశ్వరరావు, షేక్ చిన్నజాన్ సైదా ఏలియా, నరసరావుపేట సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన్ వెంకట్. పి.సుజాత తదితరులు పాల్గొని ప్రసంగించారు.

వేద విద్యార్థులకు ధోవతులు అందజేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలో గుంటూరు రోడ్‌లోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులకు దోవతులను స్థానిక అగ్నిమాపక శిక్షణ కేంద్ర ఉద్యోగి కూచిపూడి శ్రీనివాసరావు దంపతులు అందచేశారు. ఆదివారం ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా విచ్చేసి విద్యార్థులకు నూత వస్త్రాలను అందచేశారు. వారికి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద విద్యార్థులు ఆశీర్వచన నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. విద్యార్థులకు నూతన వస్త్రాలు అందించిన శ్రీనివాసరావు దంపతులకు వేద పాఠశాల గురువులు రత్నమాచార్యులు అభినందనలు తెలిపారు.

ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామములో అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో ఆదివారం శ్రావణమాసం పురస్కరించుకొని అయోధ్య స్వామి ఆశ్రమలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆదిత్య శర్మ పాల్గొని భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులచే గురు చరిత్ర సాయి చరిత్ర భక్తులచే పారాయణం పఠణ్ చేశారు. ఓం సాయినాథ జై అయోధ్యస్వామి జయం అంటూ భజన వలి నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ, రామకృష్ణ, సాయి, సుబ్బారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో చర్యల్ని సాహితీవేత్తలు ఖండించాలి

విశాలాంధ్ర-గుంటూరు : కవులు, రచయితలు కాలం కంటే వేగంగా ప్రవహించినప్పుడే సమాజం చైతన్యవంతమవుందని సుప్రసిద్ధ కథా రచయిత వడలి రాధాకృష్ణ అన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, బాపు-రమణ-బాలు కళాపీఠం ఆధ్వర్యంలో గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హాలులో ఆదివారం 'కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వడలి రాధాకృష్ణ మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునేలా మణిపూర్‌లో జరిగిన హేయమైన చర్యల్ని సాహితీవేత్తలంతా ఖండించాలన్నారు. అమానవీయమైన ఈ దుర్ఘటనలపై కవులు, రచయితలు గొంతెత్తాలన్నారు. వివిధ సాహితీ ప్రక్రియల్లో తమ నిరసనని తెలియజేయాలన్నారు. సభాధ్యక్షత వహించిన రంగిశెట్టి రమేష్ మాట్లాడుతూ సాహిత్యానికి రంగులు పులమడం శుభసూచకం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా కమీషన్ రాష్ట్ర సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కవులు, రచయితలకు ప్రభుత్వం నుంచి త్వరలో శుభవార్త అందబోతుందన్నారు. డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ ప్రపంచ సాహిత్యంలో వస్తున్న కొత్త మార్పుల్ని నిత్యం గమనిస్తూ మన రచనా వ్యాసంగాన్ని కొనసాగించాలన్నారు. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ కవులు తమ పరిధిలో ఉన్న ఏదో ఒక పాఠశాలను దత్తత తీసుకుని అక్కడి నుంచే సాహిత్యాన్ని పిల్లలకు ఒంటబట్టించాలన్నారు. అనంతరం 'మణిపూర్' దుర్ఘటనపై జరిగిన కవి సమ్మేళనాన్ని బి.జనార్ధనరెడ్డి నిర్వహించారు. గోలి హనుమచ్ఛాస్త్రి, మానేపల్లి నరసింహాచారి, పెద్దేటి యోహాను, ఈపూరి ప్రేమకుమార్, షేక్ రహీంసాహెబ్, సొపాటి ప్రభాకర్, మన్నం వెంకట గురువు, కారంచేటి విజయ్ కుమార్, మేళ్ళచెర్వు మాధవి, పింగళి భాగ్యలక్ష్మి, మొగిలిపాలెం శ్రీలక్ష్మి, కాకరపర్తి సుబ్రహ్మణ్యం, విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్ తమ కవితల్ని వినిపించి సభికుల్ని అలరించారు. డాక్టర్ రమణ యశస్వి రచించిన 'గణపవరం కథలు' కథల పుస్తకాన్ని రచయిత్రి దినవహి సత్యవతి సమీక్షించారు. ఇటీవల మరణించిన సుప్రసిద్ధ రచయిత శ్రీరమణకు సంతాపం తెలిపారు.

విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-వినుకొండ: ప్రపంచ రికార్డులను తిరగ రాసిన స్నేహ సంగీత నాట్య అకాడమీ విద్యార్థులను ఆదివారం వినుకొండ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా అభినందించారు. పట్టణంలోని శంకర్ సత్సంగం మఠంలో వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం కార్యక్రమం అకాడమీ నిర్వహణ ప్రతిమ సునీల్ ఆధ్వర్యంలో జరగగా, ముఖ్య అతిథిగా దస్తగిరి షకీలా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అందుకు కృషి చేసిన ప్రతిమ సునీల్‌ను అభినందించారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఆదజేశారు. స్నేహ సంగీత నాట్య ఆకడమీ 10వ వసంతం సందర్భంగా గత ఏడాది.. మార్కాపురంలో భారత నాట్య ప్రదర్శన 400 మంది విద్యార్థులతో, 200 నిమిషాలు ఆగకుండా భరత నాట్యం ప్రదర్శన చేయించామని నిర్వాహకురాలు ప్రతిమ సునీల్ తెలిపారు. ఇది పూర్తి సమగ్ర అన్వేషన్ అనంతరం వరల్డ్ రికార్డ్ నుండి విద్యార్థుల ప్రతిభను గుర్తుంచిన వరల్డ్ విడ్ బుక్ ఆఫ్ రికార్డ్ ట్రస్టు అందులో విద్యార్థులో చోటు కల్పిస్తూ సర్టిఫికెట్స్‌ను ఆదజేసిందన్నారు. గతంలో ఈ రికార్డ్ 30 నిమిషాలకే పరిమితం కాగా తమ విద్యార్థులు 200 నిమిషాలు చేసి గత రికార్డులను తిరగ రాశారన్నార్ను

ప్రశాంత వాతావరణంలో అంజుమన్ ఎన్నికలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అంజుమన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. నగరంలోని సీకే హైస్కూల్‌లో ఈ ఎన్నికల పోలింగ్ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైంది. మంగళగిరి నగరంలో మొత్తం 2,838 మంది అంజుమన్ ఓటర్లు ఉన్నారు. వీరిలో ఒంటి గంట 45 నిమిషాల వరకు 1,900 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి అస్గర్ అలీ తెలిపారు. అంజుమన్ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళగిరి పట్టణ సీఐ బి.అంకమ్మరావు నేతృత్వంలో ఎస్సై మహేంద్ర పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణలో నిమగ్నమయ్యారు. మిద్దె సెంటర్ వద్ద నుంచి ఎన్నికల పోలింగ్ కేంద్రంలోనికి ఓటు వేసే వ్యక్తిని మాత్రమేలోనికి అనుమతిస్తున్నారు. ముస్లిం యువతరం, ముస్లిం ఫ్రంట్, ముస్లిం యువసేన, ఇస్లామిక్ ఫ్రంట్‌లు ఈ ఎన్నికల్లో తలపడుతున్నాయి. కౌంటింగ్ మంగళవారానికి వాయిదా పడిన విషయం విధితమే.

తూర్పులో టీడీపీ గెలుపే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు : తూర్పు నియోజకవర్గంలో టీడీపీ గెలుపే లక్ష్యం ప్రతిఒక్కరూ పనిచేయాలని టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ షబ్బీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మైనార్టీ నాయకుల సమావేశంలో డేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైసీపీ జగన్ రెడ్డి పాలనలో మైనార్టీలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రాష్టంలో మైనార్టీలపైన జరుగుతున్నా హత్యలపై జగన్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనారిటీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎగరవేసే దిశగా ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని డేగల ప్రభాకర్ హామీ ఇచ్చారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అందరం కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసే బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి తాడివాక సుబ్బారావు, మైనార్టీ నాయకులు షేక్ లడ్డు సుభాని, షేక్ సిరాజ్, షేక్ షరీఫ్, కొండెపు శేఖర్ యాదవ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జరిగే సంఘటనల అక్షర ప్రతిబింబమే 'కథ'

విశాలాంధ్ర-గుంటూరు : సమాజంలో జరిగే వివిధ సంఘటనలకు అక్షర ప్రతిబింబమే కథ అని అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, కేంద్రసాహిత్య అకాడమీ తెలుగు విభాగం సభ్యులు వల్లూరు శివప్రసాద్ అన్నారు. 'రమ్యభారతి' ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో గల పద్మావతి కళ్యాణ మండపం వేదికపై జరిగిన జాతీయస్థాయి చిన్న కథల పోటీలలో విజేతలకు సోమేపల్లి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలుగు కథ అన్ని భాషలకంటే తక్కువేదేం కాదని, అంతర్జాతీయ స్థాయిని అందుకునే క్రమంలో అనేకమంది రచయితలు, సాహిత్యసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. ఇలా పోటీలు నిర్వహించడం ద్వారా కథకులలో కొత్త చైతన్యం తీసుకురావడంతో పాటు కొత్త కథలు వెలుగుచూడటానికి దోహదపడుతుందన్నారు. గత పద్నాలుగేళ్ళుగా రమ్యభారతి ఆధ్వర్యంలో ఈ సోమేపల్లి పురస్కారాలు నిర్వహిస్తూ రచయితలలో కొత్త ఉత్సాహం తెస్తుండడం అభినందనీయమని శివప్రసాద్ నిర్వాహకులను అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆలయ కమిటీ అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య ప్రసంగిస్తూ కథ ద్వారా సమాజంలో జరిగే దృశ్యభావాలు తెలుసుకుని సామాజిక మార్పును తీసుకురావచ్చన్నారు. ప్రముఖ కథా రచయిత శ్రీకంఠస్ఫూర్తి ప్రసంగిస్తూ సమాజంపై సాహిత్య ప్రభావం తప్పక ఉంటుందని, అది కథల ద్వారా రచయితలు వ్యక్తం చేస్తూ, పోటీ కథల ద్వారా అందర్నీ ఆలోచనల్లో పడవేసే అవకాశం ఉందన్నారు. పురస్కార ప్రదాత సోమేపల్లి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తాము ఈ పోటీలు నిర్వహించడానికి గల కారణాలను సభకు విశదపరిచారు. రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్ నిర్వహణలో జరిగిన ఈ సభలో విజేతలైన బి.కళాగోపాల్ (నిజామాబాద్), బీవీ రమణమూర్తి(మధురవాడ), మల్లారెడ్డి మురళీమోహన్(విశాఖపట్నం), బీవీ శివప్రసాద్(విజయవాడ), కేవీ లక్ష్మణరావు(మానేపల్లి), కేవీ సుమలత(గుడివాడ)లకు శాలువా, మెమెంటో, నగదుతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఎస్ఎం సుభానీ, నానా, బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి నిర్వహించారు.

నేతన్న నేస్తం పేరుతో దగా చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-మంగళగిరి : నేతన్న నేస్తం పేరుతో వైసీపీ ప్రభుత్వం నేతన్నలను దగా చేస్తోందని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ చేనేత నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ నగదు బదిలీ పేరుతో బటన్ నొక్కుతున్న జగన్‌రెడ్డి ఎంత మంది ఖాతాల్లోకి నగదు జమ అవుతుందో చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ బటన్ నొక్కి చేనేతలకు కోట్లాది రూపాయలు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారు తప్ప చేనేతలకు చేసింది ఏమి లేదని ఆరోపించారు. నేతన్న నేస్తంను 100 మంది అర్హులలో కేవలం 10 మందికే ఇస్తున్నారని విమర్శించారు. నేతన్న నేస్తం డబ్బులు ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. రాష్ట్రంలో చేనేత, అనుబంధ వృత్తుల్లో 3.60 లక్షల మంది ఆధారపడగా కేవలం 80 వేల మందికే నేతన్న నేస్తం వర్తింపచేస్తూ మిగిలిన వారిని మోసం చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో 2500కు పైగా మగ్గాలు ఉంటే కేవలం 280 మందికి మాత్రమే నేతన్న నేస్తం ఇస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ నేతన్న నేస్తం ఇవ్వకుంటే హ్యాండ్ లూమ్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో పొట్లబత్తుని లక్ష్మణరావు, పూట్ల శ్రీమన్నారాయణ, బట్టు చిదానంద శాస్త్రి, జంజనం వెంకట సుబ్బారావు, వంగర పెద లక్ష్మయ్య, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోపభూయిష్టంగా రహదారులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : గత నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉండటంతో వేసిన రహదారులన్నీ అధ్వానంగా మారాయని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడు అత్తలూరు మధ్య దెబ్బతిన్న రహదారిని ఆదివారం ఆయన పరిశీలించారు. 9 నెలల క్రితం పెదకూరపాడు రామాపురం అత్తలూరు గ్రామాలకు మధ్య 11 కిలోమీటర్ల పరిధిలో రూ.2.06 కోట్లతో రహదారి నిర్మించారని, ఏమాత్రం నాణ్యత పాటించకపోవడంతో ఈ రహదారి మొత్తం తొమ్మిది నెలలకే పాడైపోయి అద్వాన స్థితికి చేరు కుందని అన్నారు. ఆదివారం నియోజవర్గ పరిధిలోని పెదకూరపాడు నుంచి రామాపురం అత్తలూరు వరకు పాడైపోయిన తారు రోడ్డును ఆయన పరిశీలించారు. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన రహదారి గోతులుమయంగా మారిందని, నిరంతరం ఈ గోతుల్లో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మక్కెన సాగరు, నెల్లూరు మల్లికార్జున, మల్లాది విష్ణు, రాజేశ్వరరావు, అత్తిమల్ల రమేషు, వడ్లమూడు అప్పారావు, వెంకటేశ్వరరావు, ప్రసాదు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎంపీల మౌనం సిగ్గుచేటు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం, మారణహోమానికి పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించడంలో కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ ఘటనపై పార్లమెంట్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ఎంపీలు మణిపూర్ ఘటనలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఏకదాటిగా ప్రశ్నిస్తుంటే మన రాష్ట్ర ఎంపీలు మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులలో ఇరికిస్తారేమోనని భయపడుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళిత బహుజనులపై దాడులు ఎక్కువయ్యాయని, మోదీ ఎన్నికలపై పెట్టిన శ్రద్ధ పాలనపై పెట్టడం లేదని ఒక రాష్ట్రంలో శాంతిభద్రతలను అదుపులోకి తీసుకొనిరాలేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని పాలించే అర్హత కోల్పోయిందని అన్నారు.

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

విశాలాంధ్ర-రెంటచింతల : తమ బిడ్డల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించి ఎన్నో సంస్కరణలను తీసుకుని వచ్చిందని చెప్పారు. అదేవిధంగా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గురజాల ఏఎస్‌డబ్ల్యుఓ సుజాత కుమారి, హరి సుబ్రమణ్యం, వార్డెన్లు అరుణకుమారి, బేగ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-అచ్చంపేట : పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశానుసారం అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోని ప్రచారం నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మహిళా నాయకులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నాయకులు ఐదు మండలాల మహిళా అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి వివరిస్తూ మహాశక్తి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీరు పథకం, అన్నదాత పథకం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు, పేదలను సంపన్నులుగా చేయటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చల్ల అనుపకళ, రేగుంట రాణి, గోగినేని లీలావతి, షేక్ ముంతాజ్, ఊరే సరోజిని, పసుపులేటి తిరుపతమ్మ, పద్మలత, పెరుమాళ్ళపల్లి సుహాసిని, నందిగం ఆశీర్వాదం, బాలినేని సదాశివరావు, కొర్లకుంట శ్రీధర్, మచ్చ జగన్నాథం, గుడేటి ఇజ్రాయేలు, గులేటి యెహోషువ, వేమవరపు మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులపై కేసులా...

విశాలాంధ్ర-పెదకూరపాడు : దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై కేసులు పెట్టడాన్ని బీసీ సామాజిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని టీడీపీ నాయి బ్రాహ్మణ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల గంగాధరం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీ సామాజిక వర్గం అండగా ఉంటుందని అధిక శాతం బీసీ సామాజిక వర్గంపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నరసరావుపేట పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటనలు చూస్తుంటే జరిగిన దాడుల కారణంగా నరసరావుపేట పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వయంగా దగ్గరుండి తెలుగుదేశం పార్టీ వారిపై దాడులు చేయించి బాధితులపైనే 307 కేసులు పెట్టడం, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు టీడీపీ నరసరావుపేట ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద్ బాబు అండగా ఉంటున్నారని అధిక శాతం బీసీ సామాజిక వర్గాలపై 307 కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే వివిధ సామాజిక వర్గాలపై పెట్టిన కేసులను తీసివేసి నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో ఎవరైతే దాడులు చేశారో వారిపై కేసులు పెట్టి న్యాయాన్ని బతికించాలని కోరారు. లేనిపక్షంలో పల్నాడు జిల్లాలోని బీసీ సామాజిక వర్గాలందరినీ ఏకం చేసి ప్రభుత్వంపై, పోలీసులపై పోరాటం చేయాల్సివస్తుందని హెచ్చరించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు పిరమిల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచివారి సూచనలు పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునదేమనగా,మద్ది లీలావతి, భర్త. సాంబశివరావు గారు దిగువ షెడ్యూలు ఆస్తులను 1)నంద్యాల మంగమ్మ, 2) నంద్యాల చిన పుల్లారెడ్డి వారల ద్వారా కొనుగోలుచేసి సదరు ఆస్తిపై ఋణము పొందుటకు నాక్లయింటును సంప్రదించి యున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు వున్నచో 7 రోజుల లోపు ఈ దిగువ చిరునామాకు తెలియజేయవలెను. గడువు లోగా ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో నిష్పేచి ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు: అయిటం నెం.1: గుంటూరు డి॥, ప్రస్తుతం పల్నాడు డి॥, నరసరావుపేట రి.డి॥, సత్తెనపల్లి సబ్.డి॥, రాజుపాలెం (మం),గణపవరం గ్రామ డి.నెం.358-బిలోయ.0-50సెంట్లులో డోర్.నెం.4-123, అసెస్మెంట్ నెం.921 చ.గ.83లు స్థలము వగైరాలకు **హద్దులు. తూర్పు:**అయిటం నెం.2 స్థలం, అ.34లు, **దక్షిణం:** గద్దె వెంకటేశ్వరరావుగారికి దారి, అ.22లు, **పడమర:** గద్దె వెంకటేశ్వరరావుగారికి దారి,**ఉత్తరం:** చల్లా మల్లేశ్వరి గారి గల్లీ బజారు, అ.22లు.

అయిటం నెం.2: డిటో షెడ్యూలు లోని చ.గ.165లు స్థలము వగైరాలకు **హద్దులు. తూర్పు:** వడ్డెంపూడి హనుమంతరావు వగైరాలు, అ.92లు, **దక్షిణం:** బజారు(రోడ్డు), అ.14-09లు, **పడమర:**అయిటం నెం.1 ఆస్తి అ.34లు మరియు గద్దె వెంకటరావు గారి దారి అ.57లు వెరశి అ.91లు, **ఉత్తరం:**చల్లా మల్లేశ్వరి గారి గల్లీ బజారు, అ.18లు. రెండు అయిటంలు వెరసి చ.గ.248లు ఖాళీ స్థలము.

కె. ప్రమీల, అడ్వకేట్
చంద్రమౌళీనగర్, గుంటూరు. సెల్:9985037449

బంద్ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ బాపట్ల జిల్లా కన్వీనర్ ముండ్ల జాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తక్షణమే పంపిణీ చేయాలని, పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలని, ఏకోపాధ్యాయ పాటశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యావసర ధరలకు అపుగుణంగా మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినట్లు జాన్ తెలిపారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని తెలిపారు.

యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-అద్దంకి : అపార్ట్‌మెంట్‌పై నుంచి కింద పడి యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని బ్రహ్మానందం కాలనీలోని శాంతి అపార్ట్‌మెంట్ వద్ద ఆదివారం జరిగింది. మండలంలోని శంఖవరప్పాడు గ్రామానికి చెందిన ఎ.పరమేశ్వరరెడ్డి (32) అద్దంకిలో శాంతి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూ ఇంటి వద్ద వర్క్‌ఫ్రమ్ హోమ్ చేస్తున్నాడు. అర్థరాత్రి సమయంలో పరమేశ్వరరెడ్డి ప్రమాదవశాత్తూ అపార్ట్‌మెంట్ నాలుగవ అంతస్తునుంచి కిందపడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని వైద్య చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

పెనపాముల హల్‌చల్

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని నాగులపాడు ఎస్ఈబి స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం రెండు పొడవాటి పెనపాములు పెనవేసుకొని హల్‌చల్ చేశాయి. స్టేషన్ ప్రక్కన గుబురు చెట్ల వద్ద దాదాపు 20 అడుగుల పొడవున్న పెనపాములు పడగ విప్పి పెనవేసుకొని అరగంట పాటు నాట్యమాడాయి. దగ్గరలో ఉన్న కుక్కలు అరచినా అవి పట్టించుకోకుండా నాట్యమాడి దగ్గరలో ఉన్న పొదలలోకి పోయాయి. పెనబాముల విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వనున్నట్లు స్టేషన్ సీఐ రమేష్ తెలిపారు.

వెంకటసుబ్బయ్య సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర - యద్దనపూడి : అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ , చిన్నాన్న , గొట్టిపాటి భరత్ తాత వెంకటసుబ్బయ్య దశదినకర్మ యద్దనపూడిలో జరగగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వెంకట సుబ్బయ్య ఎంపీపీగా కొనసాగినప్పుడు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, నల్లపనేని రంగయ్య చౌదరి కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్ ఈరపనేని వాసు, పత్తిపాటి వేణు బాబు సూరిశెట్టి శ్రీనివాసరావు, వజ్జా సుబ్బరామయ్య, చిరంజీవి, వెంకటస్వామి, షేక్ బాజీ, రాయుడు,తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర - మార్టూరు : జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న మహిళను గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో అద్దంకి పట్టణానికి చెందిన మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మార్టూరు సమీపంలోని ఇసుక దర్శి పాండురంగ స్వామి గుడి వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం... అద్దంకి పట్టణానికి చెందిన శ్రీరామ్ రాధాకుమారి (55)జాతీయ రహదారిపై ఉన్న శ్రీరంగ క్షేత్రం గుడి వద్ద తమ కారు ఆపుకొని టిఫిన్ తిని తిరిగి రోడ్డు దాటే క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఎగిరి డివైడర్ పై పడ్డ రాదాకుమారి తీవ్ర గాయాల గురై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న మార్టూరు ఎస్సై కోడూరి కమలాకర్ ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పేదల జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు రోటరీ కృషి చేయాలి

విశాలాంధ్ర - చీరాల : పేదవారికి వృత్తి నైపుణ్యంలో శిక్షణ నిచ్చివారి జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు రోటరియన్స్ అందరు కృషి చేసి రోటరీ సేవలను మరింతగా చీరాల ప్రజలకు అందించాలనిమాజీ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివన్నారాయణ అన్నారు. ఆదివారం బండారుపల్లి హేమంత్ కుమార్ సహకారంతో జాగర్లమూడి పద్మావతి మహిళా మండలిలోని వృద్ధాశ్రమంలో డైలీ యూసేజ్ కిట్‌లు వృద్ధులకు మాజీ గవర్నర్ శివన్నారాయణచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన రోటరీ పాలక వర్గాన్ని ఎన్నుకోగా ప్రెసిడెంట్‌గా నన్నపనేని రామకృష్ణ, కార్యదర్శిగా నాగమల్లేశ్వరరావు, కోశాధికారి వంశీకృష్ణను ఎన్నుకున్నారు. అనంతరం నూతన ప్రెసిడెంట్,కార్యదర్శి నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు రోటరీ క్లబ్ ద్వారా చీరాల పరిసర ప్రాంత ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు అడ్డగడ్డ మల్లికార్జునరావు,అసిస్టెంట్ గవర్నర్ సురేష్,బండారు హేమంత్ కుమార్,డాక్టర్ విజయ్ కుమార్,రావి రమణ రావు, జాగర్లమూడి అనిల్ బాబు,హనుమంతరావు, యంఈఓ సుబ్రహ్మణ్యం, పాండురంగారావు, గోవిందరాజు,వెంకట్ రెడ్డి,డాక్టర్ రవి తేజ,ఎంవి మాస్టర్, చీరాల,ఇంకొల్లు,పర్చూరు, బాపట్ల, వేటపాలెం రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశాంతికి ఆటంకం కల్గిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లును హెచ్చరించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించ బోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్ప వని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించొద్దన్నారు.

మహిళలపై అకృత్యాలు అడ్డుకోవడంలో మోదీ విఫలం

- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మండిపాటు
- మణిపూర్ బాధితులకు బాసటగా నిరసనలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : తమ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని, హింసాత్మక, కవ్వింపు చర్యలకు బహుదూరం అని గొప్పలు చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడంలో ప్రధాని మోదీ పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం మణిపూర్ బాధి తులకు బాసటగా సీపీఐ సంతమాగులూరు మండల సమితి, ఏల్చూరు గ్రామ శాఖ, ఏఐటీయూసీ సంఘం సభ్యులతో కలిసి నిరసనలు వ్యక్తం చేశారు. ముందుగా జెండాలు, కరపత్రాలు చేతబూని బస్టాండ్ సెంటర్లో నిన దించారు. ఈసందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ.. విభజించి పాలించు అనే రీతిలో మణిపూర్ లో బీజేపీ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. జాతులు, ప్రాంతాలు, కులమతాలకు, వ్యక్తుల మధ్య చిచ్చురేపుతూ కేంద్రం పబ్బం గడుపుతోందని విమర్శించారు. ముగ్గురు మహిళలను వివస్త్రను చేసి, నడిరోడ్డుపై ఊరేగిస్తుంటే.. కేంద్ర రాష్ట్ర (మణిపూర్) ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని దుయ్యబట్టారు. అక్కడ జరుగుతున్న దాడులు, అకృత్యాలను బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఉండేందుకు 70 రోజులుగా ఎలాంటి ప్రసారాలు, ఇంటర్నెట్ సౌకర్యం లేకుండా చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో మతతత్వాలను పోషిస్తున్న బీజేపీకి రాబోయే ఎన్నికల్లో నూకలు చెల్లినట్టేనని పేర్కొన్నారు. మణిపూర్‌లో చోటుచేసుకున్న అమానవీయ దుశ్చర్యలను ఖండించాల్సిన బాధ్యత భారతీయునిగా పుట్టిన ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈరోజు మణిపూర్‌లో జరిగింది. రేపు మరో రాష్ట్రం.. ఏదొక రోజు మన వరకూ వస్తుందనడంలో సందేహం కలగకమానదు. భారత కమ్యూనిస్టు పార్టీ మణిపూర్ ఘటనలను తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఉద్యమాలు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, సీపీఐ మండల సమితి సహాయ కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా, ఏఐఎస్ఎఫ్, ఎస్టీయూ నాయకులు షేక్.కరిముల్లా, షేక్. ముస్తఫా, సీపీఐ ఏల్చూరు గ్రామ శాఖ సభ్యులు చింతలయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, చీదర్ల కొండయ్య, పెద్దిరాజు, పగిడి ఏసోబు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

రేపటి రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి : ముండ్ల జాన్

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ముండ్ల జాన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, టీఎస్ఎస్ఎఫ్, ఎస్ఎస్‌యూఐ, పీడీ స్‌యూ.ఏఐఎస్‌పి, ఏఐడీఎస్‌వో సంఘాల పిలుపు మేరకు బంద్‌కు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకుని ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగునంగా మెస్ ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలన్నారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ , టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి విశ్వవిద్యాలయాల అభివృద్ధికి రూ. 200 కోట్లు నిధులు కేటాయించి రాజకీయ జోక్యాన్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ, వెనుకబడిన హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించి కుక్ కమాటీ వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేత వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, భాను ప్రకాష్ తదిదరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

రేపు మణిపూర్ ఘటనపై నిరసన

విశాలాంధ్ర - బాపట్ల : మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నిరసిస్తూ సీపీఐ జాతీయ పార్టీ పిలుపు మేరకు జిల్లాలోని అన్నీ నియోజకవరాల్లో ఈ నెల 25వ తేదీన నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. ఆదివారం సింగరకొండ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతోన్మాదశక్తిగా మారి ప్రజల ప్రాణ మానాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలను బహిరంగంగా వివస్త్ర చేసి రోడ్లుపై నడపిస్తుంటే బీజేపీ ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యవాదులగా మనమంతం ఖండించాలని ప్రతి ఒక్కరూ 25న జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని సింగరకొండ కోరారు.

వైభవ్‌కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్ కుమారుడు వైభవ్‌కుమార్ ఉన్నత విద్య కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. కాకుమాను మండలం కొండపాటూరు పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద కమిషనర్ కుటుంబసమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం వైభవ్‌కు పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగులు, విలేకర్లు శుభాకాంక్షలు తెలిపారు.

కొమ్మమూరు కాలువలో గుర్రపుడెక్క తొలగించాలి

విశాలాంధ్ర - మార్టూరు : చిన్నగంజాం మండల పరిధిలోని కొమ్మమూరు కాలువలో గుర్రపుడెక్కను తొలగించి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి చిన్నగంజాం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కొమ్మమూరు కాల్వల్లో పేరుకున్న గుర్రపుడెక్క నీటిపారుదలకు అవరోధంగా మారిందని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టి కి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నగంజాం మండల పరిధిలోని కొమ్మమూరు కాలువ కింద రైతాంగం 15 వేల ఎకరాలలో వరి పంట సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. మాగాణి రైతులు సాగుకు సమాయత్త మవుతున్నారని చివర భూములకు సాగునీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. అధికార యంత్రాంగం కాలవ మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల రైతుల ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. మండల రైతాంగం ఆధారపడి ఉన్న కొమ్మమూరు కాలువలో తూటుకాడ, గుర్రపుడెక్కతో నిండి ఉన్నాయని దీంతో రైతాంగంలో అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. ఖరీఫ్ సాగు కోసం ఇప్పటికే పలువురు రైతులు వరి నారుమడులు పెంచుతున్నారని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది కాలువల్లో గుర్రపు డెక్కన్ తొలగించి చివరి భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన కాలువ మరమ్మత్తులు గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి తూటుకాడ, గుర్రపుడెక్క ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలో పెరిగిన గుర్రపుడెక్క ఇతర తీగ మొక్కలను తొలగించి చిన్నగంజాం మండలంలోని మున్నవారిపాలెం, ఉప్పుగుండూరు, నీలాయపాలెం, పెద్దగంజాం రాజుబంగారుపాలెం, గ్రామాల్లో చివరి భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

సబ్ డివిజన్ కేంద్రంలో పనిచేయని సీసీ కెమెరాలు

- కళాశాల రోడ్లపై ఆకతాయిల త్రిబుల్ రైడింగ్
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పట్టణ పోలీసులు

విశాలాంధ్ర - రేపల్లె : నేరస్తులను పట్టించటంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రేపల్లె పట్టణం సబ్ డివిజన్ కేంద్రంగా ఆవిర్భవించిన తరువాత పోలీసుల సేవలు ప్రజలకు ఆ స్థాయిలో మెరుగుపడలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడ ఏం జరిగినా రికార్డు చేసి సమాచారాన్ని అందివ్వగలిగే నిఘా నేత్రాల ఏర్పాటులో పోలీసులు చొరవ చూపకపోవటం సాంకేతిక పరిజ్ఞానానికి తిలోదకాలు ఇవ్వడమే నని ప్రజలు అంటున్నారు. చిల్లర దొంగతనాల నుండి ఈవ్‌టీజింగ్ యాక్సిడెంట్లు, హత్యలు, మిస్సింగ్ కేసులు, కిడ్నాపులు, అల్లర్లు ఇతర సంచలనమైన కేసులలో నిందితులను సునాయాసంగా పట్టించటంలో సీసీ కెమెరాలు పోలీసులకు తోడ్పాటును అందిస్తున్నాయి. 2016లో అప్పటి రేపల్లె పట్టణ సీఐగా విధులు నిర్వహించిన వి.మల్లికార్జునరావు సీసీ కెమెరాల ఏర్పాటు, మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేశారు. తన కార్యాలయంలో నుండి పట్టణంలోని అన్ని ప్రధాన సెంటర్‌లపై నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడ అల్లర్లు జరిగిన, అనుమానాస్పద వ్యక్తులు సంచరించిన, ఈవ్ టీజింగ్ త్రిబుల్ రైడింగ్ చేసేవారిని గుర్తించి, విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి సమాచారం ఇచ్చి వారిపై చర్యలు తీసుకునేవారు. రాత్రి సమయంలో జరిగే అక్రమ రవాణా, బార్ షాపులకు వచ్చే మందు బాబులను, రౌడీ షీటర్ లను గుర్తించి చర్యలు తీసుకున్న ఘటనలు ఉన్నాయి. తరువాత వచ్చిన సీఐ సాంబశివ రావు పర్యవేక్షణ లోపంతో నిఘా నేత్రాలు పనిచేయకుండా పోయాయి. ఒకటి రెండు సార్లు రిపేరు చేసే ప్రయత్నం చేశారు కానీ పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలపై దృష్టి పెట్టలేక పోయారనే చెప్పొచ్చు. అప్పట్లో పట్టణంలో, గ్రామాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంకల్పించి దాతల నుండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించారు. అయితే గ్రామాలలో పనిచెయ్యని, తీసివేసిన సీసీ కెమెరాను ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికి పట్టణంలోని ప్రధాన కూడళ్ళలోను పెనుమూడి, పేటేరు, నల్లూరిపాలెం, గుడికాయలంక ప్రధాన రహదారులలోను సీసీ కెమెరాలు ఉన్నాయి. తరువాత వచ్చిన అధికారులు సీసీ కెమెరాల నిర్వహణను గాలికి వదిలేశారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్దీకరించటంలో పోలీసుల చొరవ చూపటం లేదనే భావించవచ్చు. గతంలో అంకమ్మ చెట్టు, రింగ్ రోడ్డు సెంటర్, నెహ్రూ విగ్రహం సెంటర్, పద్మావతి సెంటర్, బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహించే వారు. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. ఈవ్ టీజింగ్ ,అల్లర్లు జరుగకుండా ఉండేందుకు రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. అక్కడ ఒక ఏఎస్ఐ ఇద్దరు పోలీసులు విధులు నిర్వహించేవారు. అలాంటిది నేడు మూతపడింది. గంజాయి సేవించే యువత, పోకిరీలు, ఆకతాయిల అల్లరి పట్టణంలో విపరీతంగా పెరిగిపోయింది. బస్టాండ్, స్కూల్స్, కళాశాలలకు వేళ్లే రహదారులపై చదువుతో సంభందం లేని పోకిరీలు ఆడ పిల్లలను కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఆకతాయిలను అరికట్టేందుకు కళాశాలలకు విద్యార్థినిలు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు ఆ దారుల్లో బ్లూకోట్ వాహనాలతో నిరంతరం పోలీసులు గస్తీ తిరుగుతుండేవారు. అలాంటిది నేడు బ్లూకోట్ వాహనాల హారన్లు, వాటిపై వెళ్లే పోలీసు సిబ్బంది మచ్చుకైనా కనిపించటం లేదు. కళాశాలల రోడ్లపైన యువత గుంపులు గుంపులుగా నిలబడటం, ఒక బైక్‌పై ముగ్గురు ఎక్కి అమితమైన వేగంతో కళాశాల విద్యార్థినులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించటం లేదు. పెనుమూడి వద్ద రాత్రి సమయంలో జరిగే అక్రమ రవాణాను అరికట్టేందుకు, పగలు సమీప గ్రామ ప్రజలకు పోలీస్ సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన పెనుమూడి అవుట్ పోస్ట్‌ను కూడా తీసివేశారు. రేపల్లె సబ్ డివిజన్లలో మొత్తం 11 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో రేపల్లె, భట్టిప్రోలు, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లలో వర్గ పోరు ఉండటంలో విధులు సక్రమంగా నిర్వహిం చటం లేదనే ప్రచారం జరుగుతోంది. స్టేషన్లో చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకోవటంలో అధికారులు విఫలం చెందుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సబ్ డివిజన్ కేంద్రంలో పోలీసుల సేవలను మరింతగా మెరుగు పర్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మహిళా దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా బండ్ల తిరుమల దేవి

విశాలాంధ్ర-వేటపాలెం : దేవాంగ మహిళా దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం పెద్దలు ఆధ్వర్యంలో రామన్నపేట పంచాయితీ రావూరిపేట శివారులో వేంచేసి ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి ప్రాంగణంలో ఆదివారం జరిగింది. రాష్ట్ర దేవాంగ పెద్దలు, కమిటీ శ్రీ కనక నాగవరపు అమ్మవారికి పసుపు కుంకుమలతోమొక్కులు చెల్లించిన అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బండ్ల తిరుమలా దేవి , కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలా మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో అత్యధిక బీసీలు ఉన్నారని అందులో చేనేత వర్గం సుమారు 60 వేల మంది ఉన్నారని దానిలో భాగంగా దేవాంగులు 30 వేల మంది పైగా ఓటర్స్ నియోజకవర్గంలో ఉన్నారని వారి యొక్క అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ఎదుగుదల కోసం అధ్యక్షురాలుగా అందరిని కలుపుకొని కృషి చేస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షురాలిగా బండ్ల తిరుమలా దేవి,ప్రధాన కార్యదర్శిగా పృధ్వి అరుణ,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చల్ల అనురాధ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యర్ర శివ నాగమల్లేశ్వరి,పెరిశెట్ల పద్మజ వైస్ ప్రెసిడెంట్‌గా పిచ్చుక సునీత,కర్ణ నిర్మల సజ్జా రాజ్యలక్ష్మికార్యదర్శులుగా పింజల ప్రసన్నలక్ష్మి, బుద్ధి దుర్గా మల్లేశ్వరి, బొడ్డు ధనలక్ష్మి,జాయింట్ సెక్రటరీలుగా మాచర్ల ఉషా, దేవన భారతి, పింజల శారదాంబ బుసం అనురాధ లుజాయింట్ ట్రెజరర్లుగా జాగా బత్తుని పద్మ, ,యన్నం భానుమతి, కోఆర్డినేటర్ గా యర్ర అన్నపూర్ణ, కన్వీనర్‌గా పృధ్వి మాధవి, ఆర్గనైజర్ గా బుద్ధి లక్ష్మి.కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుత్తి విశ్వేశ్వరరావు, బందరు ఆనందప్రసాద్, మాడిశెట్టి శివ శంకరయ్య, సజ్జ హేమలత, మన్నెముద్ది శ్రీనివాస్, దేవల మనోబ్రహ్మ, కర్ణ లక్ష్మణరావు, గుత్తి విశ్వేశ్వరరావు, పృధ్వి ఆదిశేషు, కర్ణ రాహుల్ ప్రసాద్, ఏరాసు అరుణ్ బాబు, బండ్ల బాబు, బోస శ్రీనివాసరావు, బుద్ధి బసవా చారి, పులి రామచంద్రరావు, చల్లా జనార్దన్ రావు, పసుమర్తి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఎస్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ 1992 పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు ఎస్ఆర్అండ్‌పీఎం హైస్కూల్‌లో చదువుతూ ఎస్ఎస్సీ పరీక్షలో 567 మార్కులు సాధించిన విద్యార్థి సింగిరేసు హేమంత్‌కు సన్మానం చేసి రూ. 11,116 నగదు బహుమతితో బాటు, జ్ఞాపికను అందచేశారు. జిల్లాలోని పోతినవారిపాలెం గ్రామానికి చెందిన పోతిన రూపేష్ కుమార్ నీట్‌లో 38వ ర్యాంక్ సాధించాడు. ఆ విద్యార్థిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.వి.ప్రసాద్ మాట్లాడుతూ, విద్యలో బాగా రాణించి, భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, దోగుపర్తి వెంకట సురేష్, పోలుదాసు రామకృష్ణ , సర్విశెట్టి సుబ్బరామయ్య, దేగల తిరుపతిరావు, యస్.వి.స్వామి, ఆలపాటి రామారావు, రొండా నాగరాజు, పోతర్లంక భిక్షం, వలివేటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు స్పందన రద్దు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనతో తెలిపింది. కొన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేయడమైనదని జిల్లాని సమస్యలు తెలియజేయడానికి దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు వచ్చే గమనించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ కోరారు.

గంజాయి అమ్మకందారుల అరెస్ట్

విశాలాంధ్ర - వేటపాలెం : ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయినీ తీసుకువచ్చి గంజాయి అమ్మకాలు జరుపుతున్న ముగ్గురు ప్రధాన సూత్రధారులను వేటపాలేం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 22 కిలోల గంజాయితో పాటు, కారు, స్కూటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 15వ తేదిన గంజాయిని ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న 28 మంది గంజాయి ముఠాను వేటపాలెం పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఆదే కేసులో ముద్దాయిలుగా ఉండి పరారీలోనున్న ప్రధాన నిందితులైన ఏ.1 బల్లిగోవిందు, ఏ2 దుర్గహరిప్రసాద్, ఏ.3 సింహాచలంను మార్టూరు వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని వేటపాలెం ఎస్సై జి.సురేష్ ఆదివారం తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, మాదకద్రవ్యాలు క్రయవిక్రయాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వేటపాలెం ఎస్సై జి.సురేష్ హెచ్చరించారు.

చీరాలలో కరణం విస్తృత పర్యటన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి విస్తృతంగా పర్యటించారు. మునిసిపల్ పరిధిలోని ఎస్ఆర్ అండ్‌పీఎం హైస్కూల్ వెనుక ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే సమయంలో అక్కడ క్రికెట్ ఆడుతున్న చిన్న పిల్లలతో ముచ్చటిం చారు. క్రికెట్ కిట్లు లేవని తెలుపగా వెంటనే స్పందించి, క్రికెట్ కిట్టును తెప్పించి వారికి బహూకరించారు. మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. దీనితో పిల్లలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనను మర్యాదా పూర్వకంగా కలసిన ఐటీసి కంపెనీలో టెక్నీషియన్ యూనియన్ కార్యదర్శిగా ఎన్నికైన బోయిన రాఘవను అభినందించారు. కార్మికులకు అండగా ఉండాలని కోరారు. మహాత్మా గాంధీ వెల్ఫేర్ సొసైటీ 17 వ వార్షికోత్సవం సందర్భంగా ఉపాధి నిమిత్తం రుణాలను, విద్యార్థులకు స్కూలు ఫీజులు పంపిణీ చేశారు. మాట్లాడుతూ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీ ఈ యేసయ్య, తహశీల్దార్ ప్రభాకరరావు, కౌన్సిలర్‌లు చీమకుర్తి బాలకృష్ణ, మామిడాల రాములు, గుంటూరు ప్రభాకరరావు ఉన్నారు.

తహశీల్దార్ ప్రభాకరరావుకు సన్మానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సేవల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నది. మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో అత్యధికంగా 8183 సేవలను అందించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు తహశీల్దార్ ప్రభాకరరావు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హులకు అడంగల్, 1 బి, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, ఆధార్ అప్డేట్ తదితర సర్వీసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడంలో మొదటి స్థానంలో ఉండటం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇందుకు సహకరించిన సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. అనంతరం తహశీల్దార్ ప్రభాకరరావుకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, ఈఓ పీఆర్ అండ్ ఆర్ డీ మురళీ బాపూజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, చీరాల మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే జగనన్న సురక్ష

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజాసంక్షేమం క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని బేతపూడి గ్రామ సచివాలయంలో ఆదివారం జరగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోన రఘుపతి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు సృష్టికర్తగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీర్తింపబడుతున్నాడని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 11 రకాల ఉచిత సేవలను గ్రామస్థాయిలో మంజూరు చేసే విధంగా గ్రామ సచివాలయాలను అత్యున్నతంగా తీర్చిదిద్దిన తీరు రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అధ్యాయం అన్నారు.